మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 28 మే 2024 | పేజీలు 8


జిల్లా ఆసుపత్రి ముందు బిఎస్‌పి సిపిఎం ధర్నా

- రోదనలతో నిండిపోయిన జనరల్ ఆసుపత్రి ఆవరణ
- పోస్టుమార్టం పూర్తయినా శవాల తరలింపులో జాప్యం
- మృతుల బంధువుల పడిగాపులు
- ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థి మల్లురవికోసం ఎదురు చూపులు

# శవాల ఎదురు చూపులు


నాగర్‌కర్నూల్‌లోని పోస్టు మార్టం గదిలో మృత దేహాలు

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రి ఆవరణ సోమవారం రోదనలు, బందువుల రాకపోకలు, నేతల పరామర్శలతో కిటకిటలాడింది. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు, పిడుగుపాటు సృష్టించిన భీబత్సంతోనూ ఇతర కారణాలతో మృత్యువాత పడ్డ శవాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం పిడుగుపాటుకు ఈదురు గాలులకు షెడ్డుకూలి ఏడుగురు చనిపోగా, మరోఘటనలో ఆదే సమయంలో ఇటుక తలపై పడి ఒకవ్యక్తి, ఇరువురు వేర్వేరు చోట్ల ఆత్మహత్యలతో కలిపి మొత్తం పదిమంది మరణించారు. వారందిరిని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరికి సంబందించిన బందువుల రోదనలతో ఆసుపత్రి ఆవరణ ఆవేదనా భరితంగా మారింది. ఈదురు గాలి పిడుగు పాటుకు మరణించిన వారి మృత దేహాలకు పోస్టుమార్టం పూర్తయినా నేతల రాకకోసంఎదురుచూస్తు శవాలను పోస్టుమార్టం గదిలోనే ఉంచాల్సి రావడం బాధితకుటుంభాలను ఆగ్రహానికి గురిచేసింది.


ఆసుపత్రి ఆవరణలో బంధువుల రోదనలు

**నేతల పరామర్శ..** పిడుగు పాటుకు తెలకపల్లి మండలంలో ఒకబాలుడు, షెడ్డుకూలి తాడూరు మండలంలో నలుగురు మరణించగా వారి కుటుంభాలను పరామర్శించేందుకు ఉదయాన్నే ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ,

2లో


పరామర్శకు వస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ,మల్లు రవి

# నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గృహ నిర్మాణాలకు, ప్రభుత్వ పనులకు నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచే విధంగా తహాశీల్దార్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో మన ఇసుక వాహనం పై జిల్లాస్థాయి కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఇసుక మాఫియా లేకుండా చేసేందుకు పంచాయతీ సెక్రటరీ నుండి అనుమతి పొందిన గృహ నిర్మాణాలకు, ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుచున్న ప్రభుత్వ నిర్మాణ పనులకు నాణ్యమైన ఇసుకను

మిగతా 2లో



# రాజకీయ భవిష్యత్తుపై తాజా మాజీల వ్యూహం ఏంటి?

- ఇద్దరు తప్పా అందరూ ఓడారు
- ప్రజలకు అందుబాటులో లేని మాజీ ప్రజా ప్రతినిధులు
- బిఆర్‌యస్‌తోనే కనుమరుగు కానున్నారా?
- కోడంగల్‌లో పత్తాలేని పట్నం నరేందర్‌రెడ్డి
- బిజెపిలో చేరుతారు అని మాజీ మంత్రిపై ఊహాగానాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** 10 సంవత్సరాల పాటు టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో అధికారంలో ఉన్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు ఇప్పుడు తమ రాజకీయ భవిష్యత్తుపై తర్జన భర్జన పడుతున్నారు. కెసిఆర్ ప్రభుత్వం గద్దె దిగాక జరిగిన ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో అడపా దడప కన్పించిన మాజీలు ఇప్పుడు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారనే విమర్శలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసే 5 నెలలు కావస్తున్నా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు తమతమ నియోజకవర్గాల్లో చుట్టపు చూపుగా వస్తు వెళ్ళడం గమనించదగ్గ విషయం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. శాసనసభ ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీచేసిన టిఆర్‌యస్ మాజీలు కేవలం రెండు చోట్ల విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజక వర్గాల నుండి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఈ ఇద్దరు తప్ప అందరూ ఓడారు. టిఆర్‌యస్ హయాంలో అడిందే ఆట, పాడిందే పాట అన్నట్లు వ్యవహరించిన మాజీ మంత్రులు, వ రా జీ ఎమ్మెల్యేలు రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో డైలామాల్లో పడ్డారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన వనపర్తి జిల్లాలలో ఎమ్మెల్యేగా మేఘారెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ ఉపాధ్యక్షుడుగా డా॥ జి. చిన్నారెడ్డిలు ఉన్నారు. అక్కడ పప్పులు ఉడకక నిరంజన్‌రెడ్డి హైద్రాబాద్‌లో తిష్టవేసి కెసిఆర్ కోటరిలో రాజకీయ వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు. కెసిఆర్, కెటిఆర్ వచ్చినప్పుడో చుట్టపుచూపుగా వస్తూ వెళ్ళడం తప్ప ప్రజలకు కాని, కార్యకర్తలకు కాని అందుబాటులో ఉండరు అని ఆరోపణలు ఉన్నాయి. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా పార్టీ కార్యక్రమాలకు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్‌యస్ పార్టీకి క్యాడర్ పరంగా మంచి పట్టు ఉన్నప్పటికిని మాజీ మంత్రి డా॥ విరసనోళ్ళ శ్రీనివాస్ గౌడ్ నిర్వాహకంతో కార్యకర్తలు డీలా పడిపోయారు.

మిగతా 2లో

# దరఖాస్తులు తీసుకొని రశీదులు ఇవ్వడం లేదు

- ఇన్వార్డ్‌లో దరఖాస్తులు తీసుకొని రశీదులు ఇవ్వడం లేదంటున్న బాధితులు
- సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణికి వచ్చిన బాధితులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో ప్రజావాణి కార్యక్రమనికి జిల్లా నలుమూల నుంచి ప్రజలు తమ సమస్యలు చెప్పుకుందామని జిల్లా కేంద్రానికి చేరుకోవడం జరిగింది. ప్రజా సమస్యల కోసం ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా స్వయంగా కలెక్టర్ గారు ప్రజా సమస్యల దరఖాస్తుల స్వీకరిస్తారు. నేరుగా కలెక్టర్‌కి ప్రజలు తమ సమస్యలు చెప్పుకొనే అవకాశాన్ని కలిగిస్తారు. సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇన్వార్డులో ఎవ్వరికి రశీదు లు ఇవ్వడం లేదని,

2లో

# శవాల ఎదురు చూపులు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి వచ్చి వెల్లారు. ఇదే క్రమంలో మృతుల కుటుంభాలను పరామర్శించేదుకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.రాజేష్‌రెడ్డి, ఎంపి లభ్యర్థి డా.మల్లురవి వస్తున్నట్లు సమాచారం ఇవ్వడంతో మృత దేహాలకు పోస్టు మార్టం నిర్వహించినప్పటికి స్వగ్రామాలకు శవాలను తరలించకుండా పోస్టుమార్టం గదిలోనే ఉంచారు. ఉదయాన్నే నేతలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చినప్పటికి తిమ్మాజిపేట మండలంలోని మారేపల్లిలో పిడుగు పాటుకు మృతి చెందిన వెంకటయ్య కుటుంభాన్ని పరామర్శించిన నేతలుఈదురు గాలులకు ధ్వంసమైన ఇండ్లు ఇతర ప్రాతాలను పరిశీలిస్తూ ఉండిపోయారు. అనంతరం ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడంతో మధ్యాహ్నం దాకా ఆసుపత్రికి చేరుకోలేదు.దీంతో ఆకలి దప్పులతో ఎండవేడిమితో అక్కడికి వచ్చిన బంధువులు ఇతరులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు. చివరికి నేతల జాప్యంతో కొందరు ఆగ్రహంతో నేతలపై దూషణలపర్వం మోదలు పెట్టారు. ఇదిలా ఉండగానే బహుజనసమాజ్ పార్టీ, సిపిఎం ఆద్వర్యంలో మృతుల కుటుంభాలకు జాతీయ విపత్తుల నిధులనుండి ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఆసుపత్రి ముందు దర్నాకు కూర్చున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుండటంతో ఎమ్మెల్యే రాకకోసం వేచిఉన్న పోలీస్ అధికారులు రోడ్డుపైనుండి ధర్నా చేస్తున్న వారిని పక్కకు పంపిచారు. ఐతే ఆసుపత్రి ప్రధానగేటు ముందు తిరిగి ధర్నా కొనసాగించారు. దీంతో అక్కడికి వచ్చిన జనానికి మరింత చికాకు ఏర్పడింది. చాలా సేపటి తర్వాత ఎమ్మెల్యే డా.రాజేష్‌రె డ్డి, ఎంపి అభ్యర్థి మల్లురవిలు ఆసుపత్రికి చేరుకున్నారు. పట్టుమని పదినిమిషాలు అక్కడ ఉండి ప్రభుత్వ పరంగా బాదితకుటుంబాలకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చి వెల్లిపోయారు. నిన్న సాయంత్రం నుండి శవాల వద్ద పడిగాపులు—కాసి పోస్టు మార్టం పూర్తయినాసాయంత్రం వాతావరణం ఎలా ఉంటుందో తెలియని పరిస్తితుల్లో అకాల మరణం చెందిన వారికి ప్రశాంతంగా అంత్యక్రియలు చేసేందుకు కూడా సరియైన సమయం దొరక్కుండా నేతలు జాప్యం చేశారంటూ బందుమిత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజకీయ భవిష్యత్తుపై తాజా మాజీల వ్యూహం ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన అది నామమాత్రమే అని బహిరంగగా చర్చ జరుగుతుంది. ఎంపి స్థానానికి బిజెపి అభ్యర్థి డికె అరుణకు మద్దతుగా బిఆర్‌యస్ ఓట్లను ఉద్దేశ్యపూర్వకంగా మళ్ళించారు అని పలువురు విమర్శిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, భూకబ్జాలు, అక్రమ కేసులు, డబుల్ బెడ్రూం ఇండ్ల అవినీతి, దోపిడి తదితర వ్యవహారాలపై సతమతమౌతున్న మాజీ మంత్రి త్వరలో వీటినుంచి బయట పడడానికి బిజెపి పార్టీలో చేరుతారు అని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటు కాంగ్రెస్, అటు బిజెపి మరోప్రక్క బిఆర్‌యస్ పార్టీలోను ఇదే చర్చ జరుగుతుంది. ఈ ఇద్దరి మాజీ మంత్రుల విషయం పక్కన పెడుతే మాజీ ఎమ్మెల్యేలు కూడా తమ రాజకీయ భవిష్యత్తుపై అనుచరులతో చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజలకు అందుబాటులో లేకున్నా కార్యకర్తలు, ముఖ్య అనుచరులతో ఎప్పటికప్పుడు నియోజకవర్గాల సమస్యలు స్థితిగతుల గురించి మాజీ ఎమ్మెల్యేలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. దేవరకద్ర, జడ్చర్ల తప్పితే మిగిత నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు ప్రస్తుతానికి క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తుంది. వీరిబాటలోనే పలువురు మాజీ కార్పోరేషన్ చైర్మన్లు, జడ్‌పి, మున్సిపాల్ చైర్మన్లు కూడా స్తబ్దతగా ఉన్నారు.

# నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ధరకు సరఫరా చేసేవిధంగా తహాశీల్దార్లు వే బిల్లు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక అవసరాలకు ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం వే బిల్లులు ఇవ్వాలని, అనుమతి కంటే ఎక్కువ ఇసుక తరలిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజనీరింగ్ శాఖలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత మేరకు ఇసుక అవసరం ఉందో జిల్లా యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులను సూచించారు. అక్రమ ఇసుక తరలింపు పై రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఏ.డి.మైన్స్ పి. శ్రీనివాస్, తహసిల్దార్ కిషన్ నాయక్, జూమ్ యాప్ ద్వారా తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# దరఖాస్తులు తీసుకొని రశీదులు ఇవ్వడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మక్తల్ పట్టణం నుండి ప్రజావాణి వచ్చిన జుట్లా చేంద్రమ్మ అనే వృద్దురాలు తన భర్త పేరు మీద గతంలో ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కై 100 గజాల స్థలం మక్తల్ పట్టణంలో ఇవ్వగా అట్టి స్థలం కబ్జా గురైనట్లు కలెక్టర్ తో చెప్పుకుంది. కబ్జా చేసిన వారిపై అధికారుల ద్వారా విచారణ చేపించి న్యాయం చేయాలని మక్తల్ మండల అధికారులు , ఎవ్వరు పట్టించుకోవడం లేదని కలెక్టర్ ముందు కన్నీటి పర్వతం అయింది.

# ఘనంగా శ్రీ శ్రీ ఉలిగమ్మ పరశురాముల దేవర సంబరాలు





**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల పరిధిలోని దేవబండ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఉలిగమ్మ , పరశురాముల దేవర సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా సోమవారం అమ్మవారి పాశంకాగు, అగ్నిగుండం కార్యక్రమం పూజారి వెంకటేష్ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ముందుగా పూజారి ఇంటి నుండి దేవాలయం వరకు గ్రామ పురవీధుల గుండ అమ్మవారి పాశంకాగు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఊరేగించారు సంబరాలలో గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులు మండల పరిసరాల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదు పై వెంటనే చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12 మంది బాధితుల నుంచి ఎస్పీ పిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదుల పై వెంటనే చర్యలు చేపట్టాలని,విచారణ జరిపి, తగుచర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. వచ్చిన పిర్యాదులలో భార్య భర్తల గొడవ కు సంబంధించి - 01 ఫిర్యాదు. భూ వివాదాలు, గొడవలకు సంబందించి -04 ప్లాట్ కబ్జాకు సంబంధించి-03 పైపు లైన్ ధ్వంసం కు సంబంధించి -01 మినుములు కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వడం లేదని - 01 ఇతర అంశాలకు సంబంధించి-02 పిర్యాదులు వచ్చాయి.

# జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేసిన పల్లెర్ల హనుమంతరావు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాకు చెందిన పల్లెర్ల హనుమంతరావు రెవెన్యూ శాఖ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పల్లెర్ల హనుమంతరావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో విద్యాసంస్థలకు స్థాపన కోసం పల్లెర్ల హనుమంతురావు చేసిన కృషిని మరవలేమని అన్నారు. అనంతరం పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు నివాళు లర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశానికి నెహ్రూ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నెహ్రూ ఆశయసాధన కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, సీనియర్ నాయకులు ఎన్పీ.వెంకటేశ్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు రాములు యాదవ్, ఫహీమ్, అజ్మత్ అలీ, నాగరాజు, కిషన్ నాయక్, మాధవ రెడ్డి, అక్బర్, అంతయ్య, జహీర్, షేక్ బాబు మియా, వెంకటలక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్యంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు ఉదయం 8 గంటలలోపు క్షేత్ర స్థాయికి వెళ్లి పనులను పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది అందరూ సమవ్వయం తో పని చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులతో పాటు, అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించి జాబితా తయారు చేసి డీఆర్డీఓ కు సమర్పించాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓల, ఎంపీఓలు వారంలో ఐదు గ్రామ పంచాయతీలను సందర్శించి అక్కడ అన్ని రకాల రికార్డులు సరిగా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఇన్స్పెక్షన్ రిపోర్ట్ సమర్పించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ఇప్పటికే నిర్మాణం పూర్తి అయిన సెగ్రిగేషన్ షెడ్ లను ఉపయోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్డిఓ నాగేంద్రం, జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

# చేనేత కార్మికులు టీ నేతన్న యాప్ ను సద్వినియోగం చేసుకోండి

## - తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా లో చేనేత వృత్తిపై జీవనాధారం కొనసాగిస్తున్నటువంటి చేనేత కార్మికులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన టి నేతన్న యాప్ నందు చేనేత కార్మికుల యొక్క వివరాలను పూర్తి చేసి టీ నేతన్న యాప్ లో నమోదు కావాలని భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఏ ఒక్క సంక్షేమ పథకమైనా ఈ నేతన్న యాప్ నందు ఉన్నటువంటి చేనేత కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని కాబట్టి జియో ట్యాగ్ కలిగి ఉన్నటువంటి ప్రతి ఒక్క చేనేత కార్మికుడు యొక్క యాప్ లో నమోదు చేసుకోవాలని వారు తెలియజేశారు త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల భవిష్యత్తు గురించి ఆలోచించిభవిష్యత్తులో చేనేత కార్మికుల యొక్క ఆకలి చావులు ఉండకూడదన్న దృఢ సంకల్పంతో చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఆలోచిస్తుంది కాబట్టి అన్ని సంక్షేమ పథకాలలో లబ్ధి చెందాలంటే చేనేత కార్మికులు తప్పకుండా టీ నేతన్న యాప్ నందు నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది.

## పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలి

### - గ్రామ ప్రత్యేకాధికారి నారాయణ రావు



**దామారగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో సోమవారం గ్రామ ప్రత్యేకాధికారి నారాయణరావు గ్రామాన్ని సందర్శించారు గ్రామంలో చాలా మంది ప్లాస్టిక్ గ్లాసులు చెత్త రోడ్డుపై పడ వేయడంతో కలుషితమై ప్రజల ప్రాణాలకే ముప్పు పొంచి ఉందన్నారు చాలా మంది గ్రామంలో నీళ్ళు వృథాగా వదిలేయడం సరికాదన్నారు ప్రజలు పబ్లిక్ బోర్ల దగ్గర బట్టలు ఉతకడం మానుకోవాలన్నారు ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి గ్రామ పంచాయతీకి సహకరించలగరని అయన తెలిపారు .

## ముత్తూట్ ఫైనాన్స్ నూతన ఆఫీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో సోమవారం ముత్తూట్ ఫైనాన్స్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు బ్యాంకు ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి సకాలంలో లావాదేవీలని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజు. శంకర్. తిమ్మప్ప. ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డికి మాతృ వియోగం

### - అంత్యక్రియలో పాల్గొని సంతాపం తెలిపిన ఎమ్మెల్యే





**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** చిన్నమందడి తాజా మాజీసర్పంచ్ విట్ట సూర్యచంద్రారెడ్డి తల్లి విట్ట లక్ష్మిదేవమ్మ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఆదివారం రాత్రి మృతి చెందారు. సోమవారం చిన్నమందడి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై లక్ష్మి దేవమ్మ మృతి పట్ల నివాళులర్పించి లక్ష్మి దేవమ్మ కుమారులు సూర్యచంద్రారెడ్డి, విట్ట రామకృష్ణారెడ్డిలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి ఉన్నారు.

**- పెద్దమందడిలో సుమిత్రమ్మకు మృతి పట్ల నివాళులర్పించిన ఎమ్మెల్యే**

పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన ఆత్మకూరు సుమిత్రమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ సర్పంచ్ వెంకటస్వామి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మృతురాలి నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జీవితం స్ఫూర్తి దాయకం

**- దేశం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి**

**- కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలి**

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత దేశ తొలి ప్రధానమంత్రిగా పని చేసిన జవహార్ లాల్ నెహ్రూ జీవితం యావత్ భారతదేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని, దేశం కోసం ఆయన చేసిన సేవలు, త్యాగం ఎప్పటికీ మరువలేనివని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గుర్తు చేసుకున్నారు. సోమవారం జవహార్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని నందిహిల్స్‌లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు 1959 అక్టోబర్ 11న దేశ మొదటి ప్రధానమంత్రి హెూదాలో వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించడం జరిగిందని, ఈ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసించిన ఎంతో మంది పేద విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడి ఎంతో మందికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు చీర్ల సత్యం, జంపన్న, కృష్ణబాబు, యాదగిరి, మధు గౌడ్, ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మైనార్టీ నాయకులు రహీం, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సత్యశీలారెడ్డి, చుక్క రవి, మన్యంకొండ, నందిమల్ల చంద్రమౌళి, లతీఫ్, కైరూన్, షఫీ, ఎంపీటీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన పోలీసులు



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లోని ఎస్బిఐ బ్యాంకు పరిసరాల్లో సిఐ శివశంకర్ గారి ఆధ్వర్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బ్యాంకు దగ్గర మార్టు వేసి దొంగతనాలు చేస్తున్న వారిని గుర్తించేందుకు, బ్యాంకు నుండి ఎక్కువ డబ్బులు విత్ డ్రా చేసుకొని వెళుతున్న వారిని బ్యాంకు వెలుపల ఉండి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించేందుకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమానం ఉన్న వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు చేయడం జరిగిందని సిఐ శివశంకర్ తెలిపారు. బ్యాంకు లోపల సెక్యూరిటీ సిబంది నిరంతరం బ్యాంకుకు వచ్చిపోయే కస్టమర్ల పై నిఘా ఉంచాలని ఎవరిపైనా అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. బ్యాంకుల పరిసరాలలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిఐ గారు తెలిపారు. అలాగే బ్యాంకు లావాదేవీలకు వచ్చే కస్టమర్లు డబ్బులు తీసుకువచ్చి డిపాజిట్ చేసి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని చుట్టుపక్కల గమనిస్తూ అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని కస్టమర్లకు సూచించారు.

## బీడీ చర్చలు వాయిదా వేయడం - యాజమాన్యాల వైఖరి సరైనది కాదు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** బీడీ కార్మికుల చర్చలు యజమానులు వాయిదా వేయడం సరైనది కాదనీ. తెలంగాణ ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్. ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జే.ఎన్ దేవదానం అన్నారు సోమవారం జరగాల్సిన బీడీ కార్మికుల కూలి చర్చలు కార్మిక సంఘాలతో సంప్రదించకుండానే వాయిదా వేయడం సరైన కాదని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.న్. దేవదానం యాజమాన్యం వైఖరిని తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో నిర్వహించారు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు లిపి.అరుణ్ కుమార్ సమక్షంలో ఆయన ఈ సందర్భంగా %జీచీ%.దేవదానం మాట్లాడుతూ నాలుగవ నెల ఒకటో తారీకు నుంచి కొత్త వేతనాలు అమలు చేయాల్సిన యజమాన్యం కార్మిక సంఘాలు నోటీసిచ్చి రెండు నెలలు గడిసిపోతున్న ఇప్పటికే నాలుగుసార్లు చర్చలు జరిగిన యాజమాన్యం చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయడం కోసం ముందుకు రాకపోవడం శోచనియమం అన్నారు. నిజాంబాద్‌లో మరోసారి చర్చలు జరిపి కొత్తవేతనం పెంచి మొత్తం 250 రూపాయలు ఇస్తుంటే మన మన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఫ్యాక్టరీ యాజమాన్యాలు 207రూపాయలు అమలు చేసి కార్మిక వర్గానికి నష్టం చేస్తున్నారు. తక్షణమే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి బీడీ కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో కార్మిక వర్గం సమ్మెకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టి.పిబిడబ్ల్యుయు జిల్లా నాయకులు. కోళ్ల వెంకటన్న చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి భూ తగాదాలకు సంబంధించి-5 ఫిర్యాదులు, ఫ్యామిలీ గొడవలు-02, డబ్బులకు సంబంధించి-01 మొత్తం08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు

## మహిళా ప్రయాణికులకు భద్రత కల్పించండి




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండలంలో గత కొన్ని రోజులుగా మహిళా ప్రయాణికుల లక్ష్యంగా వరుసగా జరుగుతున్న దారి దోపిడీలను దృష్టిలో ఉంచుకొని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర ఆదేశానుసారంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఎస్సై అభిషేక్ రెడ్డిని కలిసి తమ డిపార్ట్మెంటులో ఎక్కువ సంఖ్యలో మహిళా ఉద్యోగులే ఉన్న కారణంగా వారు రోజు ఉద్యోగరీత్యా ప్రయాణాలు కొనసాగిస్తారు కావున ఆసుపత్రి ఆవరణ లోపల ప్రతిరోజు రాత్రిపూట పెట్రోలింగ్ సాధ్యమైనంత ఎక్కువసార్లు చేయించాలని ఎస్సై అభిషేక్ రెడ్డిని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎస్సై అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అపరిచిత వ్యక్తుల ఆటోలో ప్రయాణించ కూడదని వృద్ధురాళ్లు ప్రయాణించేటప్పుడు సింగిల్ గా వెళ్లకుండా తోడుగా తీసుకెళ్తే బాగుంటుంది అని బంగారు ఆభరణాలు వేసుకున్న వారు మరి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే ఆసుపత్రి ఆవరణపై దృష్టి సారిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ రాములు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శరభ లింగం, కంప్యూటర్ ఆపరేటర్ అవినాష్ జగదీష్ జూనియర్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కావడంతో ఎరువుల దుకాణాలలో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామన్ని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి తో కలిసి ఆకస్మికంగా తనీఖీలు చేశారు. ఈ సందర్భంగా పలు షాపుల్లో బీల్ బుక్కులను,రికార్డులు,విత్తనాలు, పురుగు మందులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని పేర్కొన్నారు. సీడ్ లైసెన్స్‌ను కొనుగోలు దారులకు కనిపించే విధంగా పెట్టాలన్నారు. విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన రైతులకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని, బోర్డుపై ఎరువుల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. కొందరు దుకాణదారులు తమ స్వలాభం కోసం అమాయక రైతులకు నకిలీ, కాలం తీరిన విత్తనాలు అమ్మి వారికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాబట్టి రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తప్పక తీసుకోవాలన్ని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

## జూన్ 1 నుండే గెస్టు లెక్చరర్లని విధుల్లోకి తీసుకోవాలి

### - గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేత సదానందం గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 10 ఏండ్లుగా పనిచేస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లని జూన్ 1నుండే వీధుల్లోకి తీసుకోవాలని గెస్ట్ లెక్చరర్స్ రాష్ట్ర నేత సదానందం గౌడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1654 గెస్టు లెక్చరర్స్ ఇంటర్ విద్య మెరుగు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు, గెస్ట్ లెక్చరర్స్ ని విధుల్లోకి తీసుకునేలా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయాలన్నారు, గత 10 సంవత్సరాల నుండి సమర్ధవంతంగా ప్రభుత్వ కాలేజీల బలోపేతానికి కృషి చేస్తున్న అతిథి అధ్యాపకుల్ని వెంటనే రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోవాలన్నారు, అదేవిధంగా కొంతమంది డిస్టబ్ అయినా గెస్ట్ లెక్చరర్స్ కు హైకోర్టు తీర్పు ప్రకారం ఈ అకాడమిక్ ఇయర్ లో విదుల్లోకి తీసుకోవాలని సదానందం గౌడు ప్రభుత్వాన్ని కోరారు.

# విత్తన ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి

**- రైతులు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో అవగాహన సదస్సులు - కొనుగోలు రసీదులు తప్పనిసరి**
**- వ్యవసాయ, పోలీసు శాఖల సూచనలు విధిగా పాటించాలి**




**లింగాల ,మేజర్ న్యూస్ :** చెట్టు మంచిదైతే కాయలు మంచిదవుతాయి, మరి చెట్టు మంచిది కావాలంటే విత్తనం మరింత నాణ్యత తో కూడి ఉండాలి. రైతులు విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు పాటించకపోతే మొదటికే మోసం వచ్చే ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి ప్రభుత్వం రైతులను అప్రమత్తం చేయడానికి గ్రామాలలో పోలీసు శాఖ, సహకారంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహి స్తున్నది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారి నాగార్జున రెడ్డి, ఎస్సై జగన్మోహన్ రైతులకు అవగాహన కల్పిస్తూన్నారు. అదేవిధంగా లైసెన్స్ డీలర్ల ఎరువులు విత్తనాల మందుల దుకాణాల తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలమేరా నాణ్యమైన విత్తనాలను అమ్మకాలు సాగించాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. వానాకాల పంటకు రైతులు సన్నద్ధమవుతున్న దశలో నకిలీ విత్తనాలు, నాణ్యతలేని విత్తనాలు అంటగట్టే పనిలో కొందరు వ్యాపారస్తులు ఉంటారని వీటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే నకిలీ విత్తనాల బారిన పడకుండా లాభాల సాగు చేయవచ్చునని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి సూచిస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేయడమే తప్ప వాటి స్థితిగతులను రైతులు గమనించకపోవడంతో రైతులు ఏటా నష్టాల బారిన పడుతున్నారు. రైతులు నిర్లక్ష్య వహిస్తే తీరని నష్టం వాటిల్లుతుందని కాబట్టి విత్తన కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. విత్తనాల పై రైతులు తప్పనిసరిగా అవగాహన పెంచు కోవాలని అన్నారు.కొన్న ప్యాకెట్ల లో ఉన్న విత్తనాలు ఎంత శాతం మొలకెత్తుతున్నాయో చూసుకోవాలన్నారు. ఆదికృత డీలర్ షాపులోనే విత్తనాలు కొనుగోలు చేయాలని తక్కువ ధరకు వస్తున్నాయని లైసెన్సు పొందని అనధికార వ్యక్తుల నుంచి కొనుగోలు చేయడం శ్రేయస్కారం కాదని అన్నారు. కొనుగోలు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, బిల్లులో విత్తన లాట్ నెంబర్, కాల పరిమితి, ముగింపు వివరాలు ఉండేటట్లు చూసుకోవాలి. దానిపై రైతు సంతకం తో పాటు ఆధికృత డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండాలి. తీసుకున్న బిల్లు, విత్తన ప్యాకెట్ను పంట కాలం ముగిసే వరకు దాచి ఉంచాలన్నారు. విత్తన ప్యాకెట్ల పై ఉన్న గరిష్ట చిల్లర ధర మించి కొనుగోలు చేయవద్దన్నారు. విత్తనాల ఎంపిక సమయంలో వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వం అనుమతి ఉన్న దుకాణాలలోనే కొనుగోలు చేయవాలని ఆయన కోరారు. నకిలీ విత్తనాల నమ్మితే వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై జగన్మోహన్, ఏవో నాగార్జున రెడ్డి కోరుతున్నారు.

## గ్రామదేవతలకు ఘనంగా పూజలు

### - బొడ్రాయికి జలాభిషేకం - భక్తులకు అన్నదానం




**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో గ్రామ దేవతలకు వేద పండితులతో ఘనంగా పూజలు నిర్వహించారు సోమవారం బొడ్రాయి ఉత్సవాలలో భాగంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున రాగి బిందెలతో జలాలను తీసుకొని ఊరేగింపుగా వచ్చి బొడ్రాయికి జలాభిషేకం చేశారు అమ్మవారి ఆలయం వద్ద అభిషేకం పంచసూక్త సహిత దంపతులు సామూహిక హెూమములు నిర్వహించారు. గ్రామంలో 122 మంది దంపతులు హెూమములో పాల్గొన్నారు అంగరంగ వైభవంగా వేద పండితులచే కన్నుల విందుగా హెూమాలు హెూమ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఈదమ్మ తల్లిని మొక్కులు మొక్కుకున్నారు భక్తులకు తీర్థ ప్రసాదాలు సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు అంతకుముందు మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య మరియు మామిడి మాడ వెంకటలక్ష్మి భాస్కర్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు - 2023 అమల్లోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. నారాయణపేట జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అందరు క్రమశిక్షణతో ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఇంత కాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని, చేయాల్సి ఉంటుందని ఎస్పీ సూచించారు. జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులకు, సిబ్బంది కి తెలంగాణ పోలీస్ అకాడమీ లో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్‌ల వారిగా నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు ఎన్ లింగయ్య, మహేష్, సిఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, ఎస్ఐ లు శ్రీనివాసులు, బాగ్య లక్ష్మి రెడ్డి, మురళీ, రమ్ లాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



# పల్లెల్లో నకిలీ విత్తనాలు..!

## నేరుగా రైతులకు అంటడుగుతున్న దళారులు

● పట్టుబడిన 9 క్వింటాళ్ల 72 కిలోల నకిలీ పత్తి విత్తనాలు



హస్నాబాద్‌లో పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాలను చూయిస్తున్న ఎస్ఐ భరత్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 27): విత్తు దగ్గరే అన్నదాత చిత్తవుతున్నాడు. కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలతో అన్నదాతలను నిండా ముంచుతున్నారు. అధికారులు దాడులు చేస్తున్నా... అక్రమ వ్యాపారానికి పూర్తి స్థాయిలో మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. నకిలీ విత్తనాలను అరికట్టాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ, పోలీసు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో దళారులు గుట్టుచప్పుడు కాకుండా నేరుగా రైతులకే విత్తనాలు పంపిణీ చేసే విధంగా ప్లాన్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ, కర్నాటక సరిహద్దులోని కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల్లో నకిలీ పత్తి విత్తనాల దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దళారులు గ్రామాల్లో ఏజెంట్‌లను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా రైతుల దగ్గరికే వెళ్లి విత్తనాలు అంటగడుతున్నారు. ఖరీఫ్‌లో పత్తి పంట ఎంత వేస్తున్నారు, పొలం ఎంత ఉంది, ఎలాంటి విత్తనాలు కావాలో ఆరా తీస్తున్నారు. పత్తి కాయలు పెద్దగా వచ్చేది ఒక ధర, చిన్నగా వచ్చేది కొంచెం ధర తక్కువకే ఇస్తామని చెబుతున్నారు. ఎన్ని ప్యాకెట్లు కావాలో చెబితే తొలకరి జల్లులు పడక ముందే ఇంటికే పంపిస్తామంటున్నారు.కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఆదివారం 9 క్వింటాళ్ల 72 కిలోల పత్తి విత్తనాలు పట్టుబడినట్లు కొడంగల్ ఎస్ఐ భరత్‌రెడ్డి తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సిబ్బందితో కలిసి హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయిని ఆశప్ప ఇంట్లో తనిఖీ చేయగా 9 క్వింటాళ్ల 72 కిలోల పత్తి విత్తనాలు పట్టుబడినట్లు తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల గురించి బోయిని ఆశప్పను విచారించగా కోస్గి మండలం సర్జాఖాన్‌పేట్‌కు చెందిన మునిగారి హన్మయ్య, ప్రకాశం జిల్లా ఇడుపులపాడు గ్రామానికి చెందిన వేణు ఇద్దరు కలిసి హస్నాబాద్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయించాలనే ఉద్దేశంతో బోయిని ఆశప్ప ఇంట్లో గదిని అద్దెకు తీసుకొని నిల్వ ఉంచినట్లు తెలిసిందన్నారు. ఈ సంఘటనపై మండల వ్యవసాయ అధికారిణి లావణ్యతో పంచనామ నిర్వహించగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిషేధించబడిన నకిలీ పత్తి విత్తనాలను విక్రయించినా, నిల్వచేసినచట్ట రీత్యాచర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనుగోలు చేయాలిశంకర్‌రాథోడ్, ఏడీఏ, కొడంగల్ రైతులు లైసెన్స్ ఉన్న ఫర్టిలైజర్స్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి. రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి. నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందులు వేయడంతో భూములు పాడైపోతాయి. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసుల సహాయంతో తనిఖీలు నిర్వహిస్తున్నాం. నకిలీ విత్తనాలు కొనుగోలు చేయరాదని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దు. అపరిచిత వ్యక్తుల దగ్గర లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దు, ఎవరైనా లూజ్ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వ్యవసాయ శాఖ, పోలీసులకు సమాచారం అందించాలి. రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో రశీదు తప్పనిసరిగా తీసుకొని పంట కోత దశకు వచ్చేంత వరకు రశీదు, విత్తన ప్యాకెట్ భద్రపర్చుకోవాలి. ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ధర సూచిక బోర్డు, ప్యాకెట్ వెనక భాగంలో తయారి, గడువు ముగింపు తేదిలు, ఏ కంపెనీ విత్తనాలనే విషయాలను రైతులు గమనించి కొనుగోలు చేయాలి.

# కోటపల్లి చెరువులో చేపల రభస

= రాత్రి నుంచి జరిగిన గొడవ సద్దుమణిగింది

= ఎఫ్‌డిఓ సౌజన్య



తరలించడంలో ఆలస్యం కావడంతో మృతి చెందిన చేపలు

కోటపల్లి మేజర్ న్యూస్ మే 27: కోటపల్లి ప్రాజెక్టులో త్రిసభ్య కమిటీకి సమాచారం ఇవ్వకుండా స్థానిక చైర్మన్ చేపలు పట్టే విషయంలో రభస మొదలైంది. కోటపల్లి ప్రాజెక్టులో చేపలు పట్టే విషయంలో గతంలో స్థానికుల మధ్యన గొడవలు రాజు కోవడంతో కోర్టు వరకు ఈ విషయాన్ని తీసుకపోగా కోర్టు అధికారుల ప్రమేయంతో చేపలు పట్టించుకోవాలని చూసిస్తూ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎఫ్డిఓలతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. కోటపల్లి చెరువులో చేపలు పట్టాలంటే త్రిసబ్య కమిటీకి సమాచారం ఇచ్చాకే పట్టాల్సి ఉండగా .. ఎలాంటి సమాచారం లేకుండా తమకు కోర్టు ఆర్డర్ ఉందని ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకి స్థానిక చైర్మన్ రావిరాల ఆనందు కొంతమంది మత్స్యశాఖ సభ్యులు, ఇతర ప్రాంతాల నుంచి కొంతమంది సభ్యులను రప్పించి వలలు వేసి చేపలను పట్టించారు. ఈ విషయంలో కొంతమంది సభ్యులు గొడవకు దిగి సమాచారం లేకుండా చేపలు పడుతున్నారని ఎఫ్డిఓ కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎఫ్డీఓ సౌజన్య దారూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి అక్కడ ఉన్న వాహనాలను సీజ్ చేయాలని కోరారు. స్పందించిన దారూరు పోలీసులు అక్కడికి వెళ్లి వాహనాలను సీజ్ చేసి దారూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆదివారం రాత్రి 10:00కు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించడం జరిగిందని ఎఫ్ డి ఓ తెలిపారు. అప్పటికే సగం చేపలను వాహనాల్లో పెట్టడం జరిగింది కావున చేపలు మృత్యువాత చెందుతాయని భావించిన ఎఫ్ డి ఓ దారూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి రిలీజ్ ఆర్డర్ తీసుకొని వాహనాలను కోటిపల్లి ప్రాజెక్టుకు రప్పించి మరిన్ని చేపలను లోడ్ చేయించి వాహనాలను అక్కడి నుండి పంపించడం జరిగింది. కోట్పల్లి ప్రాజెక్టు నుంచి వాహనాలను తరలించే క్రమంలో మరి కొంతమంది సభ్యులు వాహనాలను అడ్డగించి వేలంపాట వేయాలని కోరగా... చైర్మన్ వద్ద కోర్టు ఆర్డరు ఉన్న విషయము తమకు చెప్పకుండా చేపలు పట్టడం తప్పుగా భావించారు. తీసిన చేపలు వృధా పోతాయని వాహనాలను అడ్డుకున్న వారికి సమజాయించి వాహనాలను పంపించడం జరిగిందని ఎఫ్డిఓ సౌజన్య తెలిపారు.



కోటపల్లి ప్రాజెక్టు వద్ద సమాచారాన్ని తెలుసుకుంటున్న ఎఫ్డిఓ సౌజన్య

# బిజెపి నాయకులకు దాస్పళ్ల హొటల్‌లో దావత్ ఇచ్చిన కొండా

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 27): చేవెళ్ల మాజీ ఎంపీ, బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపుకై విశేషమైన కృషి చేసిన బిజెపి పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతగా హైదరాబాద్‌లోని దస్పళ్ల హొటల్‌లో లంచ్ ఏర్పాటు చేసి వారితో ముచ్చటించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భార్య కొండా సంగీతా రెడ్డి, కుమారుడు విశ్వజిత్ రెడ్డి, బిజెపి పార్టీ, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, కోట్ పల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, వికారాబాద్ మండల వైస్ ఎంపీపీ కొండి రాములు, ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంద్యయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, నాయకులు శరణారెడ్డి, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, సీనియర్ నాయకులు పతంగి పాండు, శివకుమార్, క్రిష్ణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

● కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి

● కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేసిన జానకి గంగాధర్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 27): పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పీర్జాదిగూడ కార్పొరేషన్ 3 వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మూడో డివిజన్ సాయిశ్వర్య కాలనీలో నివాసం ఉండే జానకి గంగాధర్ దంపతులు పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ ప్రతి సంవత్సరం పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులను స్థానిక కార్పొరేటర్ శారదా ఈశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కార్మికులకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు నిత్యవసర వస్తువులు అందజేసి జానకి గంగాధర్ దంపతులు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ తూముకుంట్ల లక్ష్మీప్రసన్న శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తగా ఉండాలి

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



పూడూరు మేజర్ న్యూస్ (మే 27): రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు. వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. సోమవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లూజుగా ఉన్న సంచుల నుండి కొనరాదన్నారు రైతులు విత్తనాలు కొనుగోలు చేసే దుకాణదారు నుండి తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని తెలిపారు. విత్తన ప్యాకెట్స్ ను బిల్లును భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఏడిఏ డివిస్ లక్ష్మీకుమారి, కొడంగల్ ఏడిఏ శంకర్, ఎంఏఓ తులసిరాం, ఏఈఓ లు రాంబాబు, గీత ఇలియాస్ శిరీష, వర్షా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

● కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వినతి



దోమ, మేజర్‌న్యూస్ (మే 27): దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్దతండలో రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలుమాలు లూకా జీవాలు కూడా మృత్యువాత పడ్డాయని కావున అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వ్యవసాయ శాఖ ఏడిఏ సుజాత
- 30 వరకు రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాన కార్యక్రమాలు
- ధన్నారంలో రైతులకు అవగాన కార్యక్రమంలో ఏడి సుజాత




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 27): నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ ఏడి సుజాత సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 30 తేది వరకు నకిలీ విత్తనాల పట్ల రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా సోమవారం మండంలోని కొత్తూర్, మీర్‌ఖాన్‌పేట్, నేదునూరు, ధన్నారం, చిప్పలపల్లి, గుమ్మడవెల్లి, రాచులూర్ గ్రామాలలో రైతులకు అవగాన కార్యక్రమాలు నిర్వహించారు. రైతులను ఉద్దేశించి ఏడి సుజాత మాట్లాడుతూ.... లైసెన్స్ ఉన్న అధీకృత దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన ప్యాకెట్లు, బస్తాలపై లాట్ నంబర్, కంపెనీ పేరు ప్యాకింగ్ తేది, కంపెనీ లేబుల్ తదితర వివరాలు రైతులు పరిశిలించాలని వివరించారు. విత్తనాలు కొన్న సమయంలో సంబంధిత దుకాణాల నుండి రైతులు తప్పని సరిగా రశీదు పొందాలన్నారు. రశీదు పొంది భద్రపరుచుకుని పంటకోత వరకు ఉండాలని, పంట నష్టపోయినట్లయితే పరిహారం పొందవచ్చున్నారు. విత్తనాలు తక్కువ ధరకు వస్తున్నాయని ప్రైవేట్ వ్యక్తుల వద్ద కొనవద్దని, లూజ్ బస్తాలలో ఉండే విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. దుకాణాలలో లేదా ప్రైవేట్‌గా విత్తనాలు అమ్మినట్లు గుర్తిస్తే వెంటనే వ్యవసాయ అధికారులు. పోలీసులకు సమాచారం అందించాలని ఏడి సుజాత సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య, ఏఈవోలు శ్రీహరి, లకుమల్ల రాజు, రాఘవేందర్ చారీ, సౌజన్య, అర్చన, రైతులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన ఎస్.కే.ఆర్ ట్రస్ట్

- చైర్మన్ కొండల్ రెడ్డిని సన్మానించిన
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ మే 27)ః వివిధ రంగాలతో పాటు సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందించి డాక్టరేట్‌ను సొంతం చేసుకున్న ఎస్.కే.ఆర్ ట్రస్ట్ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సన్మానించారు. పేద విద్యార్థుల కోసం ఉచితంగా కోచింగ్, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తోడ్పాటు, ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం, చలివేంద్రాలు ఏర్పాటు, ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమంలో ముున్ముందు మరెన్నో చేయాలని స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు.



# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో భారీ మోసం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో భారీ మోసం అనే కథనానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ యంత్రాంగం కదిలింది. కార్పోరేషన్ పరిధిలోని యాదాద్రి కాలనీలోని సెమీ విల్లాగా నిర్మించిన నిర్మాణాల ప్రహారీగోడలను తొలగించారు. దీంతో యాదాద్రి కాలనీవాసులు సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. యాదాద్రి కాలనీలో ఇండిపెండెంట్ నివాసాలకు అనుమతులు తీసుకొని గేటెడ్ కమ్యూనిటీగా నిర్మాణాలు చేపట్టి బహిరంగ మార్కెట్ విలువల కంటే అధిక మొత్తంలో ఇళ్లను నిర్మిస్తున్న నిర్మాణదారుడి ఆకృత్యాలకు నేడు అడ్డుకట్ట పడిందని అన్నారు. కార్పోరేషన్ అధికారులు, బిల్డర్లు కుమ్మక్కై వినియోగదారులను మోసం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని వార్త పత్రికలలో ప్రచురితమైన తరువాత అధికారులు భయపడి సదరు నిర్మాణదారుడిపై చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. ఇకపై వినియోగదారులు ఎక్కడైన కొనుగోలు చేయాలనుకుంటే జాగ్రత్తలు తీసుకొని నిర్మాణాలను కొనుగోలు చేయాలని వారు సూచించారు.

# విత్తనాల కొనుగోలులో తగు జాగ్రత్తలు తీసుకోవాలి




రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే27) ః

రైతులు విత్తనాల కొనుగోలులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.తులసి అన్నారు. మండలంలోని దామరిగిద్ద, చన్‌వెల్లి గ్రామాల్లో విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో తక్కువ ధరకు విత్తనాలు అమ్మడానికి వచ్చిన వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. లేబుల్ లేని ప్యాకెట్లలో, లూస్ సంచుల్లో విత్తనాలు అమ్మిన వారి నుండి ఎట్టి పరిస్థితులను కొనుగోలు చేయకూడదని, అనుమతి లేని విత్తనాలు అమ్మిన వారి వివరాలు వ్యవసాయ అధికారులకు తెలపాలన్నారు. ఈసమావేశంలో రైతులు తదితరులు ఉన్నారు.

# చెరువు కాల్వను పూడ్చి...ప్లాట్లుగా మార్చారు..!

- దీని వెనుకాల మాజీల హస్తం..!
- రెవిన్యూ, ఇరిగేషన్,మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి
- అక్రమ లేఔట్ చిత్రీకరణతో మున్సిపల్ కు లక్షల్లో గండి
- పాలకులను నిలదీస్తున్న రాంపల్లి ప్రజలు
- మౌనం పాటిస్తున్న మున్సిపల్ అధికారులు



కాలువ స్థలంలో ప్లాట్ హద్దు రాళ్లు ఏర్పాటు చేసిన వైనం

కీసర,మేజర్ న్యూస్ (మే,27):కాలువ పారుతున్న స్థలంలో అదును చూసి అట్టి కాలువను పూడ్చేసి గుట్టుచప్పుడు కాకుండా కబ్జా చేసే యత్నం నాగారం మున్సిపల్ రాంపల్లి లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొందరు మాజీ పాలకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి రిజిస్ట్రేషన్ అధికారులను మచ్చిక చేసుకొని ఇష్టారీతిన దొడ్డి దారిన దస్తావేజులు తయారు చేసి ఇలాంటి కబ్జాలకు పాటుపడి కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్నారని రాంపల్లి వాసులు అంటున్నారు.ఇట్టి అక్రమాలను మున్సిపల్,రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక పోవడం తో యధేచ్ఛగా కొందరు అక్రమార్కులు కబ్జా లకు పాల్పడుతున్నారు.కోట్ల విలువ చేసే భూమి ని అమాయక ప్రజలకు అమ్మేందుకు అట్టి స్థలంలో భూమిని చదును చేసి రాళ్లను ప్లాట్ల హద్దు రాళ్లను సైతం పాతడం తో ప్రజలు అడ్డుకున్నారు. నాగారం మున్సిపాలిటీ,రాంపల్లి గ్రామంలోని పాత చెరువు సుమారు 120 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.చెరువు కు రెండు కాల్వలు ఉండగా వర్షం నీరు భారీగా చేరినప్పుడు ఈ కాల్వల ద్వారా నీరు ప్రవహిస్తుంది.ఒక కాల్వ నుండి రాంపల్లి చర్లపల్లి రోడ్డు లో నీరు ప్రవహిస్తుండగా మరో కాలువ శ్రీ రామలింగేశ్వర కాలనీ,సూచిత్ర కాలనీ ల గుండా చెరువు కాల్వ నీరు ప్రవహిస్తూ సమీప రైతులు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటారు.చెరువు కాల్వను పూడ్చి....ప్లాట్ లుగా మార్చారు...చెరువు కాల్వ దారి శ్రీ రామలింగేశ్వర కాలనీ సర్వే నంబర్ 380 కు , సూచిత్ర కాలనీ సర్వే నంబర్ 342 ,344 ,374 ,375 ,376 ,377 రెండింటికి అనుకుని ఉంది.ప్రస్తుతం చెరువు కాల్వ ను కొందరు వ్యక్తులు పూడ్చి ప్లాట్ లు గా మార్చారు. సూచిత్ర కాలనీ లేఔట్ చేసినప్పుడులేఔట్ లో 163 ప్లాట్ లు ఉన్నప్పటికీ , సూచిత్ర కాలనీ లేఔట్ ను కొందరు వ్యక్తులు మరో లేఔట్ సృటించిప్లాట్ నంబర్ లు 164 ,165 ,166 ,167 ,168 ,169 ,170 ,171 ,172,173 లు గా వ్రాసి కడిలను పాతరు. కోట్ల విలువ చేసే స్థలాన్ని అమాయక ప్రజలకు అమ్మేందుకు రియల్టర్లు సిద్ధమయ్యారు.ఇకనైనా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఇలాంటి అక్రమమాలపై ఉక్కుపాదం మోపాలని నాగారం మున్సిపల్ రాంపల్లి ప్రజలు అధికారులను కోరుచున్నారు.



సుచిత్ర కాలనీ ది లేఔట్ ఇదే..



కాలువ స్థలంను పూడ్చి వేసిన దృశ్యం



కాలువ స్థలంకు ఆనుకుని ఉన్న బిటి రోడ్డు

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

## వ్యవసాయ అధికారి రమేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 27) :ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే రైతులు విక్రయించాలని వ్యవసాయ అధికారి రమేష్ అన్నారు. సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాధికారి విచ్చేసి పరిశీలించారు. శామీర్‌పేట, అలియాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ అధికారి రమేష్, విస్తరణ అధికారి రవిలు సందర్శించి ధాన్యం తేమను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలని తెలిపారు. దళారులకు ధాన్యం విక్రయిస్తే తరుగు తీస్తారని చెప్పారు. ధాన్యం ఏమిరా ఎండినవో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవి, నాయకులు కంటం కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్ యాదవ్, మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్, మేజర్‌న్యూస్:** యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిగిలిన ధాన్యం కొనుగోళ్లు వేగంగా ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు.సోమవారం వెబెక్స్ సమావేశం ద్వారా జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశం లో వరి ధాన్యం కొనుగోళ్లు,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు,రిపేర్ పనులు,పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు యూనిఫారం ల పంపిణీ, వర్షాలు ,పారిశుధ్యం పై సమీక్షించారు.మిగిలిన వరి ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేసి రైతులకు చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం గ్రామీణ ప్రాంతాల్లో జూన్ 6 లోగా పంపిణీ చేయ నున్నట్లు అధికారులు వివరించారు. అర్బన్ ప్రాంతాల్లో యూనిఫాం కటింగ్,స్టిచింగ్ వేగవంతం పూర్తి చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ల ద్వారా పాఠశాలలో చేపట్టిన పనులు ఎలక్ట్రిపి కే షన్ పనులు సమీక్షించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సివిల్ పనులు కూడా వేగవంతం. చేయాలని, పాఠశాలలు ప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాల వలన ఎటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని,అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉంటూ వర్షాల వలన ఎటువంటి సంఘటనలు జరిగినా వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు .పారిశుధ్యం,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండే విధంగా యువతకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** యువత మాదక ద్రవ్యాల వినియోగం, చెడు అలవాట్లు నుండి దూరం ఉండే విధంగా కళాశాలలు ప్రారంభం అయ్యే నాటి నుండి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి.ఒసి కాన్ఫరెన్స్ హాల్లో జూమ్ మీటింగ్ ద్వారా మాదక ద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని, అడ్మిషన్లు పూర్తి అయిన వెంటనే కళాశాలల విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు ఒక ప్రత్యేక నోడల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా తగు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో గంజాయి సాగు అయ్యే ప్రమాదం ఉందని, దీనిని అరికట్టేందుకు వ్యవసాయ, అటవీ శాఖ, పోలీస్ శాఖ ద్వారా సమిష్టి గా నిఘా ఉంచాలని ఆదేశించారు. సాగు చేస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా రైతుబంధు రద్దు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, తహసీల్దార్ కిషన్ నాయక్, జూమ్ ద్వారా అదనపు ఎస్పీ రామదాసు తేజావత్ ఆర్డీఓ పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా పట్టివేత కేసు నమోదు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తర్నికల్, కల్వకుర్తి ఏరియాలో ఎక్సైజ్ అధికారులు సోమవారం నిర్వహించిన తనిఖీలలో తర్నిక ల్ తాండకు చెందిన రాత్లవత్ భాస్కర్ వద్ద నాలుగు లీటర్ల నాటు సారా, బైకు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా చారకొండ మండల కేంద్రంలో మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో 60 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని, 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు సీఐ పేర్కొన్నారు, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు, తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ మహబూబ్ నగర్ సిఐ శారద, ఎస్సై సృజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సోమవారం జిల్లా పోలీసు కార్యలములో ప్రజా పిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ కి తెలియజేసి అర్జిలను సమర్పించారు, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. మొత్తం పిర్యాదులు 15 దరఖాస్తులు వచ్చాయి. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మసలు కోవాలని తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్,
అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్,
మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు,
తాడూరు, పెదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456

# నంబర్ లేని వాహనాలతో మట్టి తరలింపు

## -కళ్ళ ముందే తిరుగుతున్న పట్టించుకోని పోలీసులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో అక్రమ మట్టి దందాల్లో ఎక్కువగా నెంబర్ లేని వాహనాల ద్వారానే సాగు తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ట్రాక్టర్లు, టిప్పర్లతో అక్రమంగా మట్టి దందాలు చేస్తూ రోడ్లపై దర్జాగా పోలిస్‌ల ముందే తిరుగుతూ రాకెట్ కంటే ఎక్కువ స్పీడ్ గా దూసుకుపోతున్న పట్టించుకోని పోలిస్ అధికారులు గ్రామల నుండి రోజుకూలీ పని చేసుకొనేందుకు వచ్చే కూలీల వాహనా లు రోడ్డుపై కనిపిస్తే చాలన్లు వేసే సంబంధిత శాఖ అధికారు లకు నంబర్ ప్లేట్ లేని వాహనా లు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగ రీత్యా పోలీసు అధికారులు అరకొరగా తనిఖీలు చేస్తున్నప్పటికీ కొందరు బడా నాయకుల నుంచి ఫోన్ లు రావడంతో చేసేదేమీ లేక తనకేమి తెలియనట్లు వదిలేస్తున్నట్లు పోలిస్ లు ప్రతాపం సామాన్యులపై చూపిస్తారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఎండిపోయిన చెట్టుతో ప్రమాదం ముప్పు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది గోపాల్పేట నుండి వనపర్తి వెళ్లే ప్రధాన రోడ్డు లో పశువుల ఆసుపత్రి ముందున చెట్టు ఎండిపోయి ఉన్నది ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ ప్రధాన రోడ్డు పై తిరుగుతూ ఉంటాయి కావున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని, ఈ మధ్యకాలంలో ఈదురుగాళ్లకు చెట్లు విరిగి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయని, పలువురు చర్చించుకుంటున్నారు ఈ ఎండిపోయిన చెట్టును అధికారులు చొరవ తీసుకొని తొలగిస్తే ప్రమాదం జరగక ముందే జాగ్రత్తలు తీసుకున్నట్లు అవుతుందని వాహనదారులు అంటున్నారు మే చివరి నుంచి జూన్ వరకు ఈదురుగాళ్లు వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ఏ లాంటి ప్రమాదాలు జరగకముందుకే సంబంధిత అధికారులు ప్రజాప్రతితులు చొరవ తీసుకొని ఎండిపోయిన చెట్టు తొలగించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు

# విశ్వనాథం వెంకటరమణను సన్మానించిన కనిమెట్ట గ్రామస్తులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన కొత్తకోట పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకులు విశ్వనాథం వెంకటరమణను సోమవారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. విశ్వనాథం వెంకటరమణ పలుసేవ కార్యక్రమాలలో ముందుంటారని వారు కొనియాడారు. మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, మాజీ సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఉమ్మల్లపల్లి గోపాల్, కురుమూర్తి, పెబ్బేరు రాజు, రాములు, కనిమెట్ట రాంచంద్రయ్య యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, దూత మన్యంకొండ, సీఎం మన్యంకొండ, శివాచారి, బోయ అంజి, ఉన్నారు.

# విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్,** మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి చెందింది. ఆదివారం సాయంత్రం గాలివానకు గ్రామానికి చెందిన నీలమ్మ పొలంలో 11 కెవి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.యధావిధిగా సోమవారం పశువులు మేతకు నీలమ్మ పొలం కు వెళ్లగా అక్కడ తెగిపడ్డ విద్యుత్ తీగల కు తగిలి బట్టు భోజరాజు కు చెందిన ఆవు మృతి చెందింది.దీని విలువ సుమారు 70 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.విద్యుత్ షాకు కారణంగా అవును కోల్పోయారని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ఆవేదన తో తెలిపాడు.